# ఘనా రిపబ్లిక్ రాష్ట్రపతి భారత్ పర్యటన (నవంబర్ 10-13, 2013)

నవంబర్ 4, 2013

భారత్ రాష్ట్రపతి ఆహ్వానం మేరకు, ఘనా రిపబ్లిక్ రాష్ట్రపతి, శ్రీ జాన్ డ్రామాని మహామ, నవంబర్ 10-13, 2013 లలో భారత్ అధికారిక పర్యటన మీద రానున్నారు. ఆయనతో పాటు, ఘనా విదేశీ మంత్రి, విత్త మరియు ఆర్థిక ప్రణాళిక మంత్రి, వ్యాపార మరియు పరిశ్రమల మంత్రి, ఇన్ఫర్మేషన్ మరియు మీడియా రిలేషన్స్ మరియు గ్రేటర్ ఆక్రా రీజియన్ మంత్రి మరియు సీనియర్ అధికారులతో కూడిన ఉచ్చ స్థాయి బృందం వస్తుంది.

ఈ పర్యటన లో, భారత రాష్ట్రపతి రాష్ట్రపతి మహామ కు స్వాగతం పలుకుతారు మరియు ఆయన గౌరవార్థం విందు ఇస్తారు. రాష్ట్రపతి మహామ భారత ప్రధాన మంత్రి తో పరస్పర ఆసక్తి కలిగిన ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు అంతర్జాతీయ విషయాలపై చర్చిస్తారు. విదేశీ మంత్రి మరియు వ్యాపార మరియు పరిశ్రమల మంత్రి రాష్ట్రపతి మహామ ను వెళ్ళి కలుస్తారు. ఫిక్కీ, సిఐఐ మరియు అస్సోచాం సంయుక్తం గా ఏర్పాటు చేసే బిజినెస్ మీటింగ్ లో రాష్ట్రపతి మహామ మాట్లాడతారు.

పెరుగుతున్న ఆర్థిక సంబంధాలతో కూడిన భారత్ మరియు ఘనా ల సంబంధాలు మైత్రి పూర్వకమైనవి మరియు దగ్గరవి. ఘనా యొక్క గొప్ప సహజ వనరులు మరియు ఆ దేశములో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల మరియు పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమములు రెండు దేశముల మధ్య వ్యాపార మరియు పెట్టుబడులు పెంపుదలకు బాగా సహకరించగలవు.

న్యూ ఢిల్లీ

నవంబర్ 4, 2013